RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బన్ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 145 పేజీలు: 08 సోమవారం10నవంబర్2025





## పవన్ కల్యాణ్‌కు
# కుంకీ ఏనుగుల సెల్యూట్

**ప్రజా గొంతుక డెస్క్** ముసలమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పవన్ కళ్యాణ్ అక్కడ కుంకీ ఏనుగుల ప్రదర్శనను ఆసక్తిగా తిలకించి ఎంతగానో హ్యాపీ ఫీల్ అయ్యారు.కుంకీలకు స్వయంగా ఆహారం అందించి ఆయన ఆనందించారు. ఈ విన్యాసంలో భాగంగా క్రమబద్ధంగా ముందుకు సాగుతూ కుంకీ ఏనుగులు వరుసగా వస్తూ ఘీంకారం చేస్తూ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్న పవన్ కళ్యాణ్ కి సెల్యూట్ చేశాయి. కుంకీఏనుగులకు పవన్ స్వయంగా బెల్లం ఆహారం అందించారు. ఇక గజరాజుల ఆశీర్వచనం కూడా పవన్ ఎంతో ప్రేమగా తీసుకున్నారు.




## అనారోగ్యమే నిజమైన
# పేదరికం

**ప్రజా గొంతుక డెస్క్** సీఎం చంద్రబాబు మాట్లాడుతూ డబ్బు, బంగ్లాలు, కార్లు, హోదా ఎన్ని ఉన్నా మంచి ఆరోగ్యం లేకపోతే ఉపయోగం లేదన్నారు. అనారోగ్యమే నిజమైన పేదరికమని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఇతరులకు సేవ చేయాలని కోరారు. ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కంచిపీఠం ద్వారా శంకర్ ఆస్పత్రి చేస్తున్న సేవలను కొనియాడారు.రాష్ట్రంలో ఐదు కోట్ల మంది ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఆరోగ్య రికార్డులన్నీ డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు.




# వారంలో టెట్ నోటిఫికేషన్

**ప్రజా గొంతుక డెస్క్** ఇక మలివిడత నోటిఫికేషన్‌పై కసరత్తు ప్రారంభమైంది.టెట్ నిర్వహించేందుకు అనుమతి కోరుతూ తాజాగా పాఠశాల విద్యాశాఖ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. ఏటా రెండుసార్లు టెట్ నిర్వహిస్తామని హామీ ఇచ్చిన రేవంత్ సర్కార్.. ఈ మేరకు ఈ ఏడాదికి రెండో సారి టెట్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తుంది.

## శ్రీలీల ఐటెం సాంగ్..
# కేటీఆర్ ప్రచారం ఒక్కటే

**ప్రజా గొంతుక డెస్క్** ఉపఎన్నికల్లో కేటీఆర్ చేస్తున్న ప్రచారాన్ని కేటీఆర్ ఐటం సాంగ్‌తో పోల్చారు. ఆ హీరోయిన్ ఐటం సాంగ్‌కు..కేటీఆర్ ప్రచారానికి తేడా లేదన్నారు.శ్రీలీల ఐటమ్ సాంగ్‌కు..కేటీఆర్ ప్రచారానికి తేడా లేదన్నారు. సొంత చెల్లిని, మాగంటి తల్లిని అవమానించిన కేటీఆర్ మహిళలకు రక్షణ కల్పిస్తాడా అని ప్రశ్నించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి జరగలేదని.2034జూన్ వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.







# ఒక్క ఛాన్స్' నమ్మొద్దు

**ప్రజా గొంతుక డెస్క్** అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ..ఏపీలోనూ 2019లో ఒక్క ఛాన్స్ అంటూ.. ఒకరు ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని.. కానీ, ఆ తర్వాత ఐదేళ్లు విధ్వంసం చేశారని.. దీంతో రాష్ట్రంలో యువతకు ఉద్యోగాలు రాకపోగా.. ఉపాధి కూడా కరువైందని తెలిపారు.

# ఆయన సీటుకే గ్యారెంటీ లేదు

**ప్రజా గొంతుక డెస్క్** రేవంత్ రెడ్డి మరో మూడేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారో, 3 నెలలే ఉంటారో తెలియదు.. ఆయన సీటుకే గ్యారంటీ లేదు అని కేటీఆర్ విమర్శించారు."మరో మూడేళ్లు ఉంది నా ప్రభుత్వం అని సీఎం రేవంత్ అంటున్నారు. అందుకే, ఆ కుర్చీని మడత పెట్టి.. కారు గుర్తుపై గట్టిగా గుద్దితే అన్నీ సెట్ అవుతాయి. 25 ఏళ్లలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశాం. చంద్రబాబు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ ని చూశాం. ఏ నాడు కూడా వీరు ఒక్క చిల్లర మాట మాట్లాడింది లేదు" అని కేటీఆర్ విరుచుకుపడ్డారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం10నవంబర్2025

# గుండ్లపల్లిలో చిట్టబోయిన మహేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష శిబిరం.




మహేందర్ యాదవ్ సొంత నిధులతో కంటి అద్దాలు పంపిణీ. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 08:మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామంలో ప్రముఖ సంఘ సేవకులు, చిట్టి పోయిన మహేందర్ యాదవ్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి పరీక్ష శిబిరం ఆదివారం రోజున నిర్వహించడం జరిగింది. గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలను ఉచితంగా ఇవ్వడం జరిగింది.కావున గ్రామంలోని ప్రతి ఒక్కరు ఇట్టి అవకాశంను సద్వినియోగం చేసుకున్నందుకు గ్రామ ప్రజలకు ఎంతో రుణపడి ఉన్నానని చిట్టుపోయిన మహేందర్ యాదవ్ ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని, గ్రామ ప్రజల సుఖసంతోషాలే తనకు ముఖ్యమని పత్రికా ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు కంటి వెలుగు దాత చిట్టిపోయిన మహేందర్ యాదవ్ ,పెంజల్లా శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,బొల్ల సదానంద్ ముదిరాజ్,యూ. సత్యనారాయణ మాజీ సర్పంచ్ తాటి కిష్టయ్య వి. సత్యనారాయణ రెడ్డి,బి.శివరాజు,పి. మల్లేష్, పి. శ్రీనివాస్ యాదవ్, జి. ప్రభాకర్,సిహెచ్. శ్రీనివాస్ ఈ. వినోద్, ఈ. బాలయ్య,బి.శ్రీనివాస్ రెడ్డి మరియు గ్రామ పెద్దలు గ్రామ మహిళలు కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు సిహెచ్.మహేష్ యాదవ్ ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# నీట మునిగి వ్యక్తి మృతి...



ప్రజాగొంతుక( పాపన్నపేట నవంబర్ 9) నీట మునిగి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏడుపాయల ఆలయ సమీపంలోని చెక్ డ్యాం సమీపంలో చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...మండల పరిధి నార్సింగి గ్రామానికి చెందిన వడ్ల మహేష్(33) గ్రామానికి చెందిన నర్సింలు అనే స్నేహితుడితో కలిసి బుధవారం కార్తిక పౌర్ణమి సందర్భంగా ఏడుపాయల ఆలయానికి వెళ్లారు.అక్కడి నుంచి మహేష్ హైదరాబాద్ లో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పడంతో నర్సింలు ఒక్కడే తిరిగి గ్రామానికి వెళ్లాడు.కాగా మరుసటి రోజు బంధువులకు వాకబు చేయగా మహేష్ తన వద్దకు రాలేదని చెప్పారు.దీంతో గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం గాలించారు.శనివారం ఠాణాలో ఫిర్యాదు చేశారు.ఈ క్రమంలో శనివారం రాత్రి ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో నీటిలో తెలియాడుతున్న యువకుడి మృతదేహం స్థానికులకు కనిపించింది.దీంతో పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.ఆనవాళ్లను బట్టి మృతి చెందింది మహేష్ గా నిర్ధారించారు.కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లి ప్రమాదవశాత్తూ నీట మునిగి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.మృతుడి తల్లి వజ్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

# తాటి-చెట్టు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



పచ్చని ప్రకృతి ఒడిలో పరచుకునేది
ఆకాశమంత ఎత్తుకు పెరిగేది
వేసవి తాపాన్ని చల్లార్చేది
అమృత తుల్యమైనది ఈ తాటిచెట్టు

గౌడన్నకు నేస్తమైనది
జనులకు సురాపాన%శీ%తో మచ్చికైనది
జానపద జాతరలో పాటైనది
పచ్చుటి పందిళ్లకు నెలవైనది

తాటి మొద్దులు ఇంటి దూలాలైనవి
కమ్మలు పూరి గుడిసెపై కప్పయినవి
తాళపత్ర గ్రంథాలకు ఆధారమైనవి
భగవత్ స్వరూపులకు గొడుగులైనవి
తాటి ఈనెల అల్లికలతో బుట్లయినవి
సమాజానికి విసనకర్రలు తాళ్లయినవి
ఇంటి పెద్దకొడుకులా ఆదెరువైనవి



తాళ్ళల్లో ప్రతిదీ ఎన్నో వస్తువులవితవి
నీరా కల్లుతీసుకుంటే మత్తెక్కిస్తవి
తాటి ముంజలు ఎందరికో ప్రియమైనవి
పక్షుల ఆవాసాలకు పేరొందినవి
శ్రమైక్య జీవులకు తల్లిలా ఆదరించేవి

మండికారి బాలాజీ అడ్వకేట్

# టి యు జేఏసీ నుండి సుల్తాన్ యాదగిరి బహిష్కరణ



సికింద్రాబాద్ నవంబర్ 9 ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు సుల్తాన్ యాదగిరిని బహిష్కరిస్తున్నట్లు వైస్ చైర్మన్ బోగే పద్మ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవి అన్నారు వారు ఆదివారం సికింద్రాబాద్ లో సమావేశం ఏర్పాటు చేసి సుల్తాన్ యాదగిరి తప్పుడు నిర్ణయాలతో ఏకపక్ష నిర్ణయాలతో మహిళలను కించపరుస్తూ తీసుకుంటున్నటువంటి నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆదివారం నాడు ఏకగ్రీవంగా 60 మంది సభ్యులతో బహిష్కరిస్తున్నట్లు తెలిపారు నూతన రాష్ట్రకమిటీని తొందరలోనే ప్రకటించబోతున్నట్లు తెలిపారు సుల్తాన్ యాదగిరి అరాచకాలు అవకాశవాద రాజకీయాలుమహిళలను అవమానిస్తూ ఒక్కొక్కటి వెలుగు చూడడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో. టీయుజేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబన్న ప్రచార కార్యదర్శి డోలకు యాదగిరి ఆర్గనైజింగ్ సెక్రటరీ కె రాజేంద్రప్రసాద్ దేవ అనసూయ తదితరులు పాల్గొన్నారు

# నవీన్ యాదవ్ గెలుపు తథ్యం



ప్రపుల్ రాంరెడ్డి టి యు జేఏసీ టీజేసి అధ్యక్షులు జూబ్లీహిల్స్ నవంబర్ 9 ప్రజా గొంతుక డెస్క్ జూబ్లీహిల్స్జికాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు తథ్యమని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రపోల్ రామ్ రెడ్డి అన్నారు ఆయన ఆదివారం ప్రచారం చివరి రోజు లో భాగంగా ప్రతి ఇంటిని తిరుగుతూ నవీన్ యాదవ్ గెలుపు కోసం టీజేఏసీ. అహర్నిశలు కష్టపడుతుందని ఆయన అన్నారు నవీన్ యాదవ్ గెలుపును ఎవరు ఆపలేరని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు కోరే సాయిరాం చంద్రన్న ప్రసాద్ఎర్ర జాన్సన్ ఏ యాదగిరి శంకర్రావు సుచరిత రంగారెడ్డి నరసింహ తదితరులు పాల్గొన్నారు



# కురువ సంఘం స్థలంలో అక్రమంగా వెలసిన డబ్బా...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిది నవం బర్9(ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో కుల సంఘాలకు కమీటీ హాల్ నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించారు.. కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న కురువ సంఘం కమీటీ హాల్ స్థలంలో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమంగా అక్కడే షెటర్ (డబ్బా) ప్రధాన రహదారిని ఆనుకొని పెట్టడం జరిగింది.. అట్టి అక్రమంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన డబ్బాను మున్సిపాలిటీ అధికారుల సహకారంతో కురువ సంఘం జిల్లా నాయకులు తొలగించి కురువ కులస్థులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం..



పరిగి ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షులు టి.రామ్మోహన్ రెడ్డి.కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా పరిగి ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి నవీన్ యాదవ్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రచారం నిర్వహిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా షేక్పేట్ డివిజన్ లోని బూత్ నంబర్ 41,42 లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా రాష్ట్ర కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పాదయాత్ర, ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు.ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి,ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను వివరించారు.కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను భారీ మెజార్టీతో గెలిపించి,హైదరాబాద్ అభివృద్ధికి బలం చేకూర్చాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయాలను తిప్పికొట్టాలి.




బండారు రమేష్ సిపిఎం రాష్ట్ర నాయకులు వలిగొండ నవంబర్ 9 ప్రజా గొంతుక ప్రతినిధి మతం పేరుతో రాజకీయాలు చేస్తూ ప్రజల్లో అనైక్యత సృష్టిస్తున్న మత రాజకీయాలను తిప్పి కొట్టాలని సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రమేష్ పిలుపునిచ్చారు ఆదివారం రోజున సంగెం ప్రజానాట్యమండలి జిల్లా స్థాయి సాంస్కృతిక వైజ్ఞానిక శిక్షణ తరగతుల కు ముఖ్యఅతిధిగా హాజరైన ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మత స్వేచ్ఛ ప్రతి పౌరునికి ఉందని కానీ దాన్ని రాజకీయాలకు వాడుకోకూడదని చెప్తున్నప్పటికీ దేశానికి పాలకులుగా ఉన్న బిజెపి మతం పేరుతో దేశంలో ప్రజల మధ్యన ఉద్రిక్తతలు సృష్టిస్తుందని అన్నారు మతం వేరని రాజకీయాలు వేరని దృష్టిని మర్చిపోయి పాలకులుగా ఉన్న వారే మతాన్ని రాజకీయాలకు ముడి పెట్టడం దుర్మార్గమని అన్నారు మతం పేరుతో రాజకీయాలు చేస్తున్న రాజకీయ పార్టీల విధానాలను ప్రజలు అర్థం చేసుకోవడంతో పాటు దాన్ని ఓడించడమే ఏకైక కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు ఈ క్లాసులకు ప్రిన్సిపాల్ గా దేశపాక రవి వ్యవహరించగా, ఈ శిక్షణా తరగతుల్లో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటిపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,సిపిఎం శాఖ కార్యదర్శి భీమనబోయిన జంగయ్య, పిఎన్ఎం జిల్లా మండల నాయకులు, గోషిక కరుణాకర్,గంటేపాక శ్రీకృష్ణ,మేడి ముకుంద,రాధారపు మల్లేశం,,ఏటెల్లీ నరసింహ,ఎర్ర వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్, బీజేపీ యువత భారీగా బీఆర్ఎస్లో చేరిక



మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో 200 మంది యువత చేరికహైదరాబాద్ అభివృద్ధి కేటీఆర్ నాయకత్వానికి నిదర్శనం %-%

సబితాశంషాబాద్, నవంబర్ 9 (ప్రజా గొంతుక):శంషాబాద్ మండల పరిధిలోని నరు?డా, చౌదరిగూడా, కాచారం గ్రామాల నుండి కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన సుమారు 150 నుండి 200 మంది యువకులు ఈరోజు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జి కార్తీక్ రెడ్డి సమన్వయంలో, రాష్ట్ర మాజీ గృహశాఖ మంత్రి, శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో ఈ చేరికలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ "పదేళ్లపాటు తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రజల హృదయాలను గెలుచుకుంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తూ ప్రజల ఆకాంక్షలను తుంచేస్తోంది. అందుకే ప్రజలు, ముఖ్యంగా యువత మళ్లీ బీఆర్ఎస్ వైపు మొగ్గుతున్నారు" అని అన్నారు.అలాగే ఆమె మాట్లాడుతూ "యువతకు అవకాశాలు కల్పించి, తెలంగాణను ప్రపంచ పటంలో నిలిపిన నాయకుడు కేటీఆర్. అమెరికాలో కనబడే అభివృద్ధి స్థాయిని మన హైదరాబాదులోనే చూపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు ఆయన" అని కొనియాడారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ దిద్యాల శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల మోహన్ రావు, డీసీసీబీ డైరెక్టర్ బి. సతీష్ కుమార్, పెద్ద షాపూర్ మాజీ సర్పంచ్ డి. సత్యనారాయణ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, చౌదరిగూడ గ్రామ అధ్యక్షుడు గోపాల్, నరు?డా గ్రామ అధ్యక్షుడు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.పార్టీలో చేరినవారిలో:నరు?డా గ్రామం నుండి చెంగలి సాయికృష్ణ, ఉదయ్, మనీష్, గిరి, మనీ, సాయి, హరీష్, విజయ్, మహేష్,చౌదరిగూడా గ్రామం నుండి ఏ. రమేష్, సంతోష్, రామకృష్ణ, సుధాకర్, జంగారావు, నర్సింగ్, నిఖిల్, బాలు, రాములు, రాజశేఖర్,కాచారం గ్రామం నుండి కుమ్మరి మహేష్, తాళ్ల మహేష్, కే. మహేష్, మహేందర్, నవీన్, గిరి, మనీ, సాయి, హరీష్, విజయ్, ఎన్. మహేష్, రషీద్ ఖాన్, మధు గౌడ్, సిద్దు యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో జంగయ్య, శ్రీశైలం, ఆనంతుల రమేష్, బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణరావు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట (అక్టోబర్ 09) :హనుమకొండ జిల్లా శాయంపేట మండల కేంద్రంలో అవినీతి లేని నియోజకవర్గంగా భూపాలపల్లిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పని చేస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బస్టాండ్ కూడలిలో మండల కమిటీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మండల ప్రజల తరుపున ఎమ్మెల్యేకి శుభాకాంక్షలు తెలిపి, వారు మాట్లాడుతూ పదవి ఉన్న లేకున్నా భూపాలపల్లి నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేసి రెండు పర్యాయాలు ఓటమి చెందినా మొక్కవోని ధైర్యంతో పోరాడి మూడోసారి అధికారంలోకి వచ్చి,విద్య, వైద్యం ప్రధాన ఎజెండా గా పనిచేస్తూ భూపాలపల్లి ని అభివృద్ధి చేస్తున్నారన్నారు ప్రజాసేవే వ్యాపారంగా ఎంచుకుని భూపాపల్లి ప్రజల సంక్షేమ కోసం పాటుపడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణ రావు గారు రాబోయే రోజుల్లో ప్రజా ఆశీర్వాద బలంతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు ,ప్రధాన కార్యదర్శులు యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలి.తోటమల్ల రమణమూర్తి.



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం,హలో మాల.చలో ఢిల్లీ శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ,రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన రోస్టర్ జీవో నెంబర్ 99 జీవో నెంబర్ 29 లను పునః సమీక్షించాలని జాతీయమాలమహానాడు జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి డిమాండ్ చేశారు.రాజ్యాంగపరమైన హక్కుల సాధన కోసం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఈ నెల 26న ఢిల్లీలో రాజ్యాంగ హక్కుల సాధన సభ నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం జాతీయ మాల మహానాడు జిల్లా ఇన్ ఛార్జ్ చిట్టిమల్ల సమ్మయ్య, సూచనల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు నేతృత్వంలో జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ మాల మహానాడు కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జాతీయ మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షులు సెనగ ప్రభాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి మాట్లాడుతూ పార్లమెంటుకు అంబేద్కర్ పేరు పెట్టాలని, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్ల చట్టం తీసుకురావాలని, దళితులపై దాడులు అరికట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, ఎస్సీ ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని,ఎస్సీల రిజర్వేషన్ శాతాన్ని 15 శాతం నుండి 20 శాతానికి పెంచాలని,శాస్త్రీయమైన లెక్కలు లేకుండా చేసిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ, రోస్టర్ జీవో నెంబర్ 99, జీవో నెంబర్ 29 లను పునర్ సమీక్షించాలని, రాజ్యాంగ విరుద్ధంగా జీవో నెంబర్ 99 రోస్టర్ విధానాన్ని పునర్ సమీక్షించాలని కోరుతూ ఈనెల 26న జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు స్ట్రీట్, జంతర్ మంతర్ వద్ద జరగనున్న రాజ్యాంగ హక్కుల సాధన సభకు జిల్లాలోని మాలలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో ఢిల్లీ కార్యక్రమానికి సంబంధించి సమన్వయ కమిటీని నియమించారు.ఈ కమిటీకి కన్వీనర్లుగా శనగ ప్రభాకర్,దారా చిరంజీవి, సభ్యులుగా ఏడెల్లి గణపతి,జెట్టి మోహన్, మద్దేటి జయ, పుట్టి శ్రీను లను నియమించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడేళ్ల గణపతి,జిల్లా నాయకులు జెట్టి మోహన్, దారా చిరంజీవి,మద్దేటి జయ,పుట్టి శ్రీను, చర్ల మండల అధ్యక్షులు తోటమళ్ళ గోపాలరావు,ఇల్లందు మండల అధ్యక్షులు గుర్రం బిక్షపతి,జిల్లా యూత్ నాయకులు వాసుమల్ల గౌతం,గొర్రుముచ్చు సుధాకర్,చెట్టి కమలాకర్, గుర్రం చెన్నయ్య,గోలి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ వికాసమే వనవాసీ లక్ష్యం.ఆశాలత





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం గ్రామ వికాసమే వనవాసీ కళ్యాణ పరిషత్ లక్ష్యమని సంస్థ ప్రాంత మహిళా సహప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు. మండలంలోని గొంపల్లి మండల పరిషత్ ప్రాదమికోన్నత పాఠశాల ఉపాద్యాయుడు నిజాంపట్నం మనోహర్ – అనిత దంపతుల కుమారుడు షష్మక్ శ్రీజయ్ ద్వితీయ జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయ విద్యార్థులకు భోజన ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆశాలత మాట్లాడారు. గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కొరకు దేశ వ్యాపితంగా 254 వనవాసీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యార్థులకు వినయ, విదేయతతో పాటు క్రమశిక్షణ నేర్పుతామని పేర్కొన్నారు. తమ సంస్థ ద్వారా గ్రామాలలో వైద్యశిభిరాలతో పాటు కూరగాయల విత్తనాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు వినయ విదేయత నేర్పడంతో పాటు వారిని సంస్కరించడం కొరకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.వనవాసీ ద్వారా 3 వ తరగతి నుండి డిగ్రీ, పిజి చదువులతో పాటు ఇతర టెక్నికల్ కోర్సులను గిరిజన విద్యార్థులకు అందిస్తున్నామని వెల్లడించారు.ఇటువంటి అవకాశాలను సద్వినియోగ పరుచుకొని అనేకమంది డాక్టర్స్,ఇంజనీర్లు,సాఫ్ట్ వేర్ ఉద్యోగులుగా స్థిరపడ్డారని అన్నారు. ప్రతి విద్యార్థి ఇటువంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఉపాద్యాయుడు మనోహర్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల నుండి వచ్చి ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవడం అబినందనీయమని అన్నారు.తాను ఒక ఉపాద్యాయుడికి ఇక్కడి విద్యార్థుల క్రమశిక్షణకు ఆకర్షితుడినయినట్లు పేర్కొన్నారు. విద్యార్థులంతా మంచిగా చదివి విద్యావంతులుగా ఎదిగి ఉద్యోగాలు సంపాదించి మంచి పొజిషన్లో ఉండాలని పేర్కొన్నారు.

# పత్తి రైతులు వరి రైతులు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి సిపిఎం పార్టీ డిమాండ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/9 అశ్వాపురం మండలం మల్లెల మడుగు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి దండు రాములు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నష్టపోయిన రైతుల్ని ఆదుకోవాలని అన్నారు అకాల వర్షాలు పడటం వలన తీవ్రంగా నష్టపోయారు. కేంద్ర ప్రభుత్వం షరతులు విధిస్తుంది ఇటీవల కురిసిన వర్షాలకు తెల్ల బంగారం రంగు మారిన విషయం తెలిసిందే ఇలాంటి విపత్తు సమయములో రైతులకు అండగా ఉండాల్సిన కేంద్ర ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుంది వర్షాలతో పత్తి పంటకు నష్టం కలిగిందని తెలియగానే విదేశీ దిగుమతులపై సుంకాలను ఎత్తివేసిన ఫలితంగా స్వదేశీ పత్తికి వరి కి ధర లేకుండా పోయింది పత్తి కొనుగోలు నుంచి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీసీఐ. తప్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయని విమర్శలు వెలువెత్తుతున్నాయి ఈ చర్యల వల్ల ప్రత్తి పండించే రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని సిపిఎం పార్టీ అశ్వాపురం మండల కమిటీ సభ్యులు దండి రాములు ఆవేదన వ్యక్తం చేశారు తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు బిజెపి ఎంపీలు దీనిపై మాట్లాడేందుకు ఇష్టపడడం లేదు మరో మంత్రి కేంద్రం విధించిన నిబంధనని సమర్థిస్తూ ప్రకటనలు చేయడాన్ని త్రీవంగా సిపిఎం పార్టీ ఖండిస్తుంది ఎకరానికి ఏడికిటాల పత్తిని మాత్రమే కొనుగోలు చేస్తామని నిబంధన తీసుకొచ్చింది దీంతో మిగతా పత్తిని రైతులు ఎక్కడ అమ్ముకోవాలని దానికి ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు కేంద్ర ప్రభుత్వం రైతుల పక్షాన లేదు కార్పొరేట్ శక్తులకి అనుకూలమైన విదేశీ పత్తిని స్వదేశీలోకి తీసుకువచ్చి తెలంగాణ పత్తి వరి పండించే రైతులకు ఉరి బిగిస్తున్న కేంద్ర ప్రభుత్వం ఈ నిబంధన లను రైతులు వ్యతిరేకించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం విధానానికి రైతులు అందరూ ముందుకు రావాలని ఇలాంటి ప్రభుత్వం రైతులకు కార్మికులకు వ్యాపారస్తులకు ఏ ఒక్కరిని వదిలిపెట్టకుండా విదేశీ వస్తువుల్ని దిగుమతి చేసుకోవడం మనదేశంలో పండిస్తున్న రాష్టంలో వారి పత్తి పంటలు పండించకుండా ఉండేవిధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని తెలిపారు విదేశీయుల కోసం రైతుల్ని బలి పశు లు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలు రైతుల మేలుకోరకపోతే రానున్న కాలంలో విదేశీయులకు బానిసలుగా మనమంతా ఉండాల్సిన అవసరం వస్తుందని అన్నారు



# అశ్వాపురం మండల కేంద్రంలో

## ఎ.టి.ఎ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/9 మండలం కేంద్రంలోని యం. పి.పి.యస్ అశ్వాపురం పాఠశాల వద్ద ఆదివాసి టీచర్స్ అసోసియేషన్(ఎ.టి.ఎ)సంఘం ఆవిర్భావ దినోత్సవం వేడుకలు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది. ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎ. టి. ఎ అధ్యక్షులు పూనెం వెంకటేశ్వరరావు యల్. పి. యల్.హెచ్.యం హాజరై ఎ.టి.ఎ జెండాను ఎగరవేయడం ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల అనగా నవంబర్ 16 తేదీన జోడేఘాట్ నందు జరిగే ఎ.టి.ఎ రాష్ట్ర మహాసభలకు అశ్వాపురం మండలం నుండి అధిక సంఖ్యలో ఎ. టి. ఎ సభ్యులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆదేశించారు.అదేవిధంగా ఉపాధ్యాయులకు రావలసిన 5డిఎ పెండింగ్ బిల్లులను త్వరగా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పి. ఆర్. సి గడువు రెండు సంవత్సరాల పూర్తయిన కూడా పి. ఆర్. సి ని ప్రకటించకపోవడం వలన ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కనక త్వరగా పి. ఆర్.సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమానికి మండలం ఎ. టి.ఎ సభ్యులు కొండయ్య ,వెంకటేశ్వరరావు ,శ్రీనివాస్ , బాలకృష్ణ . నాగమణి మరియు బక్కయ్య పాల్గొనడం జరిగినది

# ప్రాధాన్యతా క్రమంలోయుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి




చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) తెలంగాణ రైతు సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ సమావేశం చౌటుప్పల్ పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆదివారం రోజున జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో సాగునీటిప్రాజెక్టులను పూర్తి చేయడంలో పూర్తి చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైనాయని జిల్లాలోని కాలేశ్వరం బస్వాపురం ప్రాజెక్టుకు యుద్ధ ప్రాతిపదికన 500 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని ప్రాధాన్యత క్రమంలో జిల్లాలోని ధర్మారెడ్డి పల్లి కాల్వ పిల్లాయిపల్లి కాలువ ఆసిఫ్ నగర్ కాలువ రాచకొండ ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు నియోజకవర్గంలోని నారాయణపురం ప్రాంతానికి సాగునీరు అందించేందుకు యుద్ధ ప్రాతిపదికన సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం కూడా నిధులను కేటాయింపులో అలసత్వం ప్రదర్శించిందని ఈ ప్రభుత్వమైనా టైం బాండ్ పెట్టి ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.సీసీఐ ద్వారా ఎకరాకు 12 క్వింటాళ్లు పత్తి కొనుగోలు చేయాలని కసాబ్ కిసాన్ యాప్ ద్వారా రైతాంగాన్ని ప్రభుత్వము ఇబ్బందులకు గురిచేస్తోందని పత్తిపై 11% సుంకాలు ఎత్తివేయడం ద్వారా విదేశీ కార్పోరేట్ శక్తులకు తలుపులు బార్ల తెరవడం ద్వారా దేశీయ రైతాంగాన్ని దివాలా తీస్తుందని లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టినటువంటి రైతాంగం అకాల వర్షాలు భారీ వర్షాల కారణంగా పత్తి అంతా కారిపోయి కోట్లాది రూపాయలు నష్టపోయారని కసాఫ్ కిసాన్ యాప్ ను ఎత్తివేసి ఎకరాకు 12 కింటాలను పత్తిని కొనుగోలు అమలు చేయాలని కోరారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలని మాయిశ్చర్ తో నిమిత్తం లేకుండా తడిసిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయాలని 72 గంటలలోగా రైతుల ఖాతాల్లో జమ చేస్తానన్న ప్రభుత్వ మాటను ఆచరణలో అమలు చేయడం లేదని వారం రోజులు గడిచిన రైతుల ఖాతాల్లో పంటల డబ్బులు జమ కావడం లేదని తాటిసి మొలకెత్తిన ధాన్యాన్ని రంగు మారిన దాన్ని కొంటామని ఒకవైపు మంత్రులు చెప్తుంటే అధికారులు మిల్లర్లు, కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని ప్రభుత్వ అలసత్వానిపై తీవ్ర ఆగ్రహ%శీ% వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజ్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి జహంగీర్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి పీఏసీస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,చీరిక అలివేల,జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు గన్నేబోయిన విజయభాస్కర్,పొట్ట శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య,రేకల శ్రీశైలం ,తుమ్మల నర్సిరెడ్డి, బొమ్మ గాని శంకరయ్య, బండి నరసింహ స్వామి దేశెట్టి సత్యనారాయణ, మచ్చ భాస్కర్, బోయ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# సుధా బ్యాంక్ ఎన్నికలు ఏకగ్రీవం

సుధా బ్యాంకు యండి పెద్ది రెడ్డి గణేష్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 09)సూర్యాపేట: సుధాబ్యాంక్ నూతన కమిటీ నీ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రధాన కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సుధా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు సుధా బ్యాంక్ మేనెజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల అధికారి మురళీ రమణ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ గత పది రోజులుగా కొనసాగి ప్రశాంతంగా ముగిసింది. సుధా బ్యాంక్ చైర్మన్ గా మీలా మహదేవ్ ,వైస్ చైర్మన్ గా కక్కిరేణి చంద్ర శేఖర్ ,ఎన్నికయ్యారు. గత పాలకవర్గంలో ఉన్న డైరెక్టర్లు కక్కిరేణి చంద్రశేఖర్, డాక్టర్ మీలాసందీప్. అడ్వకేట్ ఏపూరి శ్రవణ్ కుమార్, బాణావత్ సుజాత, తిరిగి ఎన్నిక కాగా , నూతనంగా అప్పం శ్రీనివాస్ , డాక్టర్ మిన్నా విజయలక్ష్మి, పటేల్ నరసింహారెడ్డి,తోట శ్యాంప్రసాద్ ,అనంతుల శారద, ఎన్నికయ్యారు. ఎన్నికైన పాలకవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. గత ఏడుసార్లుగా పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సహకార బ్యాంకుల చరిత్రలో ఒక రికార్డుగా ఎన్నికల అధికారి చెప్పారు. బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గణేష్ మాట్లాడుతూ బ్యాంకు యొక్క పనితీరు బ్యాంకు అందిస్తున్న ఉత్తమ సేవల ఫలితంగా సుధాబ్యాంక్ పట్లవాటాదారులలోను ఖాతాదారులలోనూ అచంచలమైన విశ్వాసం ఉందని, ఈ ఎన్నిక ద్వారా తేటతెల్లమైనట్లు పేర్కొన్నారు. వాటాదారులందరూ ఈ ఎన్నికల ద్వారా మాపై ఉంచిన విశ్వాసాన్ని మరిన్ని మెరుగైన ఫలితాలతో నిరూపించుకుంటామని పెద్దిరెడ్డి గణేష్ తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం10నవంబర్2025



# గిరిజనులు చట్టాలపై అవగాహన

## కలిగి ఉండాలి.పరిటాల సంతోష్ కుమార్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండల లీగల్ సెల్ సర్వీస్ చైర్మన్ ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ ఆదేశాల ప్రకారం యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గిరిజన గ్రామాలలో న్యాయ అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 నవంబర్ 1995లో లీగల్ సర్వీసెస్ అథారిటీ చట్టం అమలులోకి వచ్చిందని ఆయన అన్నారు. ఈ చట్టం ద్వారా ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవచ్చని గిరిజనులకు న్యాయ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోర్టు కానిస్టేబుల్ వజవర్తి అయ్యప్ప, హెడ్ కానిస్టేబుల్ చట్టు రమేష్, గోగికార్ రామలక్ష్మణ్,మద్ధి లక్ష్మీనరసింహ రెడ్డి,జర్నలిస్ట్ లక్ష్మణ్ కుమార్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింగరేణి మెగా జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించిన "పాయం"




మణుగూరు ప్రజా గొంతుక నవంబర్ 9: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజా భవన్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మణుగూరు సింగరేణి సంస్థ వారి ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సారధ్యంలో ఈనెల 19/11/2025 (బుధవారం) ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భద్రాద్రి స్టేడియం, పివి కాలనీ,మణుగూరు నందు హైదరాబాద్, బెంగళూరు, వంటి నగరాలకు చెందిన 100కి పైగా కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతారని, మణుగూరులో 4,000 మంది పై చిలుకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. అర్హతలు..10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, డిప్లమా, బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంబీఏ ఎంసీఏ పోస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్, చదివిన విద్యార్థిని విద్యార్థులు, ట్రాన్స్ జెండర్స్, చెవిటి మూగ దివ్యాంగులకు కూడా అవకాశం కల్పించబడును, పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందాలని పాయం కోరారు. మెగా జాబ్ మేళాకు హాజరు కావలసిన వారు ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. హెల్ప్ లైన్ నెంబర్ : 9640208140,9032828140. ఈ పోస్టర్ ఆవిష్కరణలో జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ , ఎస్ ఓ టూ జి .ఏం, బి. శ్రీనివాసచారి, ఏరియా ఇంజనీర్ ఆర్ శ్రీనివాస్, ఏజీఎం సేఫ్టీ డి వెంకట రామారావు, ఏజిఎం ఐ ఈ డి సిహెచ్ రాంబాబు, డి జి ఎం పర్సనల్ ఎస్ రమేష్, డి జి ఎం సివిల్ బి శివ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ బి మధు నాయక్, ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ శ్రీ రాముల అశోక్ కుమార్,ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, ఏరియా సర్వే ఆఫీసర్ ఎల్ దయాకర్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగ్ శ్రీనివాస్, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , టి.వి సుబ్బారెడ్డి , సామ శ్రీనివాస్ రెడ్డి , శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు , మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




# భారత దేశా విముక్తి కి ప్రజాపంథా పోరాటాలే మార్గం

రైతు సంఘం మండల కార్యదర్శి ఎర్రగోర్ల రామారావుప్రజా గొంతుక నవంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నరసాపురం గ్రామంలో ఘనంగా అమరవీరుల వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల నాయకుడు ఎర్రగొర్ల రామారావు మాట్లాడుతూ.భూమి,బుక్తి,విముక్తి పోరాటం లో వీర మరణం పొందిన అమరులకు మరణం లేదని,విప్లవ ఉద్యమం లో వారు జీవించి ఉంటారని,దున్నే వానికి భూములు కావాలని,దోపిడీ,రాపిడి, పీడన,అణిచివేత లేని,స్వేచ్ఛ గా బతికే సమాజం కావాలని,అందరికి సమాన అవకాశాలు ఉండే నూతన సమాజం నిర్మాణం కోసం ఎందరో వీరులు తమ అమూల్యమైన ప్రాణాలు ఇచ్చారాని,పిడిత ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చారాని,వారి ఆశయాలు సాధించడానికి ప్రజాపంథా పోరాటాలే మార్గం అని,ప్రపంచ దేశాలలో సామ్రాజ్య పెట్టుబడి విధానానికి వ్యతిరేకంగా తిరుగుబాటు వస్తున్నాయి అని,భారతదేశంలో కూడా పెద్ద ఎత్తున్న తిరుగుబాటు వస్తున్నాయి అని,పాలక ప్రభుత్వాలు ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేస్తున్నాయి కానీ సమస్య పరిష్కారం చేయడం లేదని,ఎన్కౌంటర్ పేరుతో హత్యలు చేసి ఉద్యమాలని ఆపలేరు అని అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా గ్రామ నాయకులు మరియు ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కమ్మ వారి కార్తీక వనభోజనాలు

అన్నారోగ్యంతో బాధపడుతున్న లెక్చరర్‌కు ఆర్థిక సహాయంకమ్మ మహిళా సేవా సమితి ఔదార్యం ప్రశంసనీయంషాద్‌నగర్, నవంబర్ 9 (ప్రజా గొంతుక)రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లో కమ్మ సేవా సమితి డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీ శేషయ్యనగర్ కమ్యూనిటీ హాల్‌లో ఉత్సాహంగా జరిగింది. ఉదయం భాను శర్మ ఆధ్వర్యంలో ధాత్రి పూజను ఉసరి చెట్టు వద్ద నిర్వహించగా, అనంతరం నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.గాయకులు, గాయని సమూహం వినోదాత్మక గీతాలతో సందడి చేయగా, రాగిణి శర్మ నేతృత్వంలోని కూచిపూడి నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా వరల్డ్ ఎగ్ కమిషన్ చైర్మన్ చిట్టూరి సురేశ్ రాయుడు, తెలంగాణ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, మాయాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ హాజరయ్యారు.ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ ఎన్ని పనులు ఉన్నా షాద్‌నగర్ కమ్మ బంధువులతో ఉన్న అనుబంధం మరిచిపోలేనిది. రెండు తెలుగు రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలు స్వంత ఖర్చులతో సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం" అన్నారు.అలాగే పౌల్ట్రీ రైతుల పన్ను రద్దు కమ్మ సేవా సమితి కృషి ఫలితమని వివరించారు. కొంతమంది కావాలనే విమర్శలు చేస్తున్నప్పటికీ, సేవామార్గంలో నిరంతరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కమ్మ మహిళా సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నారోగ్యంతో బాధపడుతున్న ప్రైవేట్ లెక్చరర్ శివకుమార్‌కు రూ.25,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆ ఔదార్యాన్ని చూసి ఇతరులు కూడా కలసి రూ.1.5 లక్షల సహాయం అందించారు. గాంధీ గారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, శివకుమార్ ఆపరేషన్ ఖర్చును ప్రభుత్వ నిధుల ద్వారా కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాతూరి వెంకట్రావు, పినపాక ప్రభాకర్, గుదే వసంతరావు, బండారుపల్లి నాగేశ్వరరావు, వట్టికూటి రామసుబ్బారావు, వట్టికొండ ఎర్రయ్య, హరికుమార్, శశి, జొన్నలగడ్డ శ్రీనివాసరావు, కొత్త ప్రభాకర్, మక్కపాటి మల్లేశ్వరరావు, కట్టా హరి, కొర్రపాటి శ్రీను, మలినేని సాంబశివరావు, పాతూరి భ్రమయ్య, పాతూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# "కాంగ్రెస్ నమ్మొద్దు... అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్‌కే ఓటు వేయండి"



కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి. విజయ్‌కుమార్ పిలుపుహైదరాబాద్, నవంబర్ 9 (ప్రజా గొంతుక) జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్‌ఎస్ పక్షాన ప్రచారం వేగం పెరిగింది. రహమత్‌నగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారంలో కేటీఆర్ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి జి. విజయ్‌కుమార్ పాల్గొని ఓటర్లను ఆకర్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ను నమ్మొద్దు... మోసపోవద్దు. నమ్మి ఓటు వేస్తే నట్టేట ముంచుతారు. అభివృద్ధి కావాలో, హైడ్రా కావాలో నిర్ణయం మీ చేతుల్లోనే ఉంది," అన్నారు.పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో తెలంగాణలో ప్రజలు సుభిక్షంగా జీవించారని, గ్రామీణాభివృద్ధి, పథకాల అమలులో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రతిభ కనబర్చిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించే పార్టీ బీఆర్‌ఎస్ మాత్రమేనని విజయ్‌కుమార్ స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని, ఆ పార్టీ పాలన ప్రజల నమ్మకాన్ని తుంచిందని విమర్శించారు.ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ సేన నేతలు, బీఆర్‌ఎస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలు చేశారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు



చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా మునుగోడు నియోజకవర్గం శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు 32.45 కోట్ల రూపాయలతో చౌటుప్పల్ మండలంలో రోడ్ల అభివృద్ధి,మరో 40 కోట్ల రూపాయలతో రోడ్ల అభివృద్ధికి ప్రపోజల్స్, అదేవిధంగా 25 కోట్ల రూపాయల వ్యయంతో కరెంటు పనుల అభివృద్ధి,పేద ప్రజలకు సొంత ఖర్చులతో కార్పొరేట్ వైద్యం అందించారు. ప్రభుత్వ పాఠశాల,విద్యను ప్రోత్సహించడానికి విద్యార్థినీ విద్యార్థులకు సొంత నిధులతో నగదు బహుమతి,మౌలిక సదుపాయాల కల్పన.ఏ ఒక్కరు కూడా కంటి సమస్యలతో బాధపడొద్దని ఉచిత కంటి ఆపరేషన్లు చేయించారు.చౌటుప్పల్ నారాయణపురం మండల లకు తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంతోపాటు సాగునీరు అందించడానికి శివన్నగూడెం రిజర్వాయర్ నుండి చౌటుప్పల్ వరకు ఎత్తిపోతల పథకానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో డిపిఆర్ సిద్ధం అయ్యిందని,మునుగోడు నియోజకవర్గం వ్యాప్తంగా ప్రభుత్వ బడులలో, రెసిడెన్షియల్ స్కూళ్లలో మౌలిక సదుపాయాల కల్పనకు శ్రీకారం.మర్రిగూడ మండలంలో కస్తూర్బా బాలికల విద్యాలయంలో 1.50 కోట్లతో ఆధునిక వసతులను కల్పించారు. అదేవిధంగా ప్రభుత్వము పేదలకు సన్నబియ్యం పంపిణీ,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఇందిరమ్మ ఇల్లు మంజూరు,200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రుణమాఫీ,నూతన రేషన్ కార్డుల పంపిణీ,రైతు భరోసా కార్యక్రమం ప్రజా పాలనలో చేయడం జరిగిందని తెలిపారు.సబండ వర్గాలకు సర్వతోముఖాభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యమని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహా గౌడ అన్నారు. అభివృద్ధి కార్యక్రమాల వాల్ పోస్టర్లను చౌటుప్పల్ మున్సిపాలిటీలో అతికించడం జరిగినదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యక్షులు కల్లెం దయాకర్ రెడ్డి,సుర్వి మహేష్ గౌడ్,సంధగల్ల కిరణ్ గౌడ్,గాలయ్య,తదితరులు పాల్గొన్నారు.



# ఉపేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి చలమల కృష్ణా రెడ్డి

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పత్తి రైతు ఇటికాల ఉపేందర్ రెడ్డి ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల సాగు చేసిన పత్తి పంట పాడైపోవడంతో అప్పు తీర్చే మార్గం లేక మానసికంగా కృంగిపోయి మనస్థాపానికి గురై బలవన్మరణం చెందిన విషయం తెలుసుకొని వారి మరణం పట్ల చింతిస్తూ.వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసాగా 1,00000/- లక్ష రూపాయలు ఆర్థిక సహాయం ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల కృష్ణా రెడ్డి. పిల్లల చదువులకు సహకరిస్తానని కృష్ణారెడ్డి తెలియజేయడం జరిగింది.



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ దూకుడు

"బీజేపీ భారీ మెజార్టీతో విజయం సాధిస్తాం"కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేవైఎం మాజీ అధ్యక్షుడు మహేందర్ వ్యాఖ్యలుహైదరాబాద్, నవంబర్ 9 (ప్రజా గొంతుక):జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారం వేడెక్కుతోంది. శనివారం జరిగిన బీజేపీ ప్రచార కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్, బీజేవైఎం తెలంగాణ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు మహేందర్ కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో బీజేపీ ఘంటా మోగిస్తుంది. ప్రజలు మార్పు కోసం,ఎదురుచూస్తున్నారు. ఈసారి భారీ మెజార్టీతో బీజేపీ గెలుస్తుంది" అని ప్రకటించారు.ప్రజల సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు బీజేపీ అంకితమై పనిచేస్తోందని ఆయన తెలిపారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు గాలిలో కలిసిపోయాయని, ఇప్పుడు ప్రజలు నిజమైన మార్పు కోసం బీజేపీ వైపు చూస్తున్నారని అన్నారు. మహేందర్ కూడా బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి విజయానికి ప్రజలు మద్దతు ఇవ్వాలని, ఇది తెలంగాణలో బీజేపీ బలోపేతానికి ముఖ్యమైన అడుగు అవుతుందని అభిప్రాయపడ్డారు.ఈ ప్రచార కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు, స్థానిక శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా నినాదాలు చేశారు. నవంబర్ 11న జరిగే ఈ ఉపఎన్నికలు కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీగా మారాయి. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి వి. నవీన్ యాదవ్, బీఆర్‌ఎస్ అభ్యర్థి మగంటి సునీతల మధ్య పోరు స్పందనీయంగా జరుగుతోంది.ఈ ఉపఎన్నికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ బలాన్ని పరీక్షించే అవకాశంగా మారాయి. బీజేపీ ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని తెలంగాణలో తమ పట్టుకు పట్టుగా ప్రచారం చేస్తోంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# అమరవీరుల స్వప్నాల సఫల్యం కోసం సమర సంకేతాలవుదాం




మాస్ లైన్ మండల నాయకులు లక్ష్మణరావు,విజయ ప్రజా గొంతుక నవంబర్ 9 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి ములకలపల్లి మండలంలో రాచన్నగూడెం పంచాయితీలో కొత్త జిన్నెలగూడెం గ్రామంలో ఘనంగా అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించటం జరిగింది.ఈ వర్ధంతి సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి మండల నాయకులు పద్దం లక్ష్మణరావు,మడకం విజయ పాల్గొని మాట్లాడుతూ.వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రత్యేకించి 58 ఏళ్ల భారత కమ్యూనిస్టు విప్లవ ఉద్యమాలలో ప్రజల కోసం,ఈ దేశంలో ప్రజాతంత్ర,సోషలిస్ట్ విప్లవం కోసం పోరాడి ఎందరో ప్రాణాలర్పించారు.భారతదేశంలో వర్గ పీడన,దోపిడీ,కుల వ్యవస్థ మతాలు,మూఢనమ్మకాలు సాంఘిక,రాజకీయ అసమానతలు,ఆర్థిక అంతరాలు పోవాలని,మనిషిని మనిషి పీడించే సమాజం అంతరించి నిండైన,మైండైన ప్రజాస్వామిక సమాజం రావాలని,సోషలిస్ట్ సమాజం స్థాపించాలనే ఆశయాన్ని వారెంచుకున్నారు.ఆ ఆశయం వెలుగులో వారు యావత్ జీవితాన్ని సమాజ మార్పు కోసం వెచ్చించారు.ప్రజలను కూడగట్టి ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించారు.పార్టీ అరుణ పతాకాన్ని సమర పతకంగా నిలబెట్టారు.ప్రజలను ఉద్యమశీరులుగా తీర్చిదిద్ది,ఎందరో కార్యకర్తలను ఉద్యమకారులుగా, రాజకీయవేత్తలుగా తీర్చిదిద్దింది ముందుకు నడిపించారు.పార్టీని నడిపించారు.నిర్బంధాలను,కుట్ర కేసులను,ప్రభుత్వ,పోలీసు,భూస్వామ్య,పెట్టుబడిదారీ వర్గాలను దాడులను ఎదుర్కొని ఉద్యమాన్ని నిలబెట్టారు.రైతు,కూలీ,కార్మిక,విద్యార్థి,మహిళా,యువజ,మేదో రంగాలలో కృషిచేసి ఎందరినో రాజకీయ సిద్ధాంత శీరులుగా తీర్చిదిద్దారు.వారందరికీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిద్దాము.వారి ఉన్నత ఆశయాలను ముందుకు తీసుకుపోదామని శపథం చేద్దాం.వారి రాజకీయ,సిద్ధాంత కృషిని,ఆచరణ శీలతను మరింత మెరుగ్గా,కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అభివృద్ధి చేసుకొనీ విప్లవ కృషిని,వారి త్యాగరీతిని ఉన్నతంగా కొనసాగిస్తామని అన్నారు.ప్రాణం ఎంతో విలువైనది.జీవితం అత్యున్నతమైనది.తమ ప్రాణం జీవితం కంటే ఎందరో కమ్యూనిస్టు విప్లకారులు సోషలిస్టు ఆశయాన్ని మహోన్నతంగా భావించారు.వీరోచిత తెలంగాణ సాయుధ పోరాటం నగ్జల్బరి,దాని కొనసాగింపుగా సాగిన శ్రీకాకుళం,గోదావరి లోయ పోరాటాలలో ఎంతో మంది ఉన్నతమైన త్యాగలు చేసి,ప్రజలకు భూమి,హక్కులు సాధించి పెట్టారు.ప్రజలలో సామాజిక విప్లవ చైతన్యం రగిలించారు.సమరశీలతను సమాజానికి అందించారని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘ డివిజన్ నాయకులు మండకం ఎర్రయ్య,పివైఎల్ మండల నాయకులు పొడియ కిరణ్ కుమార్ పందు,పొట్ట ప్రసాద్,సున్నం రవీందర్,ఊకె కుమార్,ఈసం రాముడు,కేసరి కృష్ణ మడకం వెంకటమ్మ,ఈసం ముత్యాలరావు మరియు పద్దం రవి తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టిస్తున్న కార్మికుల బతుకులు బారమైతున్నాయి




ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం 45 కోట్ల భారత కార్మిక వర్గం దేశ సంపదను సృష్టిస్తుంటే పోగుపడిన జాతి సంపదను, సహజ వనరులను పాలకులు కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టి దేశాన్ని, ప్రజలని పేదరికంలోకి విడుస్తున్నారని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎల్ పద్మ అన్నారు ఆదివారం నాడు నేలకొండపల్లిలో అమరవీరుల ప్రాంగణంలో జరిగిన జిల్లా రాజకీయ తరగతులలో ఆమె పాల్గొని,కార్మిక ఉద్యమ చరిత్ర అనే క్లాసును బోధించారు. ఆమె మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణ కోసం ప్రజలను ప్రపంచం మార్కెటును దోపిడీ చేసేందుకు సామ్రాజ్యవాదులు పాలకవర్గాలు కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు. లక్షల కోట్ల ధనాన్ని, బ్యాంకులను లూటీ చేస్తున్న కార్పొరేట్లను కాపాడుతూ, సంపద సృష్టిస్తున్న కార్మిక వర్గానికి అప్పులు అవమానాలు ఆకలి ఇచ్చారని ఆమె అన్నారు.కుటుంబనిర్వహణ, చదువులు, ఇంటికిరాయి కోసం అప్పులు చేసి బతుకులు బారమై ఆత్మహత్యల పాలవుతున్న స్థితి ఏర్పడిందని ఆమె అన్నారు. ప్రజల పన్నులతో ఏర్పడ్డ జాతి ఆదాయాన్ని కూడా రకరకాల పేరిట పాలకులు ప్రజాప్రతినిధులు సౌకర్యాలు కోసం వాడుకుంటున్నారే తప్ప కార్మికుల కోసం వేతనాల కోసం కేటాయించడం లేదని ఆమె ఆందోళన చెందారు. అధిక ధరలు అనారోగ్యం విద్య వైద్యం తదితర కనీస సౌకర్యాలు భారమవుతున్న కారణంగా కార్మిక వర్గం బతుకులు రోజురోజుకి భారంగా మారుతున్నాయనిరు. రోజుకు 12 గంటలు పాటు శ్రమిస్తూ రక్తాన్ని చెమటగా మార్చుతూ పని చేస్తున్న కార్మిక వర్గానికి ఎందుకు కడుపు నిండటం లేదో ఆలోచించాలని ఆమె కోరారు.ఉన్న హక్కులను రద్దుచేసి నాలుగు లేబర్ కొడులు తీసుకువచ్చి కార్మికులను, ఫ్యాక్టరీ యజమానులు దోపిడీ చేసుకునేందుకు రాజ మార్గాన్ని ఏర్పాటు చేశారని ఆమె వివరించారు. ప్రపంచ కార్మిక ఉద్యమ చరిత్రలో హక్కుల కోసం సౌకర్యాల కోసం అసమాన త్యాగాలు చేసి పోరాడి హక్కులు సాధించిన చరిత్ర ఉందని ఆమె గుర్తు చేశారు. కార్మికుల పోరాటంతో అనేక హక్కులు చట్టాలు వచ్చాయని తిరిగి ఈరోజు వాటిని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని దీనిపై పెద్ద ఎత్తున కార్మిక వర్గ సుహ్హాతో 45 కోట్ల కార్మికులకు ఐక్యంగా సంఘటన ఏర్పడి కార్మిక ఉద్యమాలు ముందుకు తీసుకెళ్లాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం నిర్మాణం పని విధానం అనే క్లాసును బోధించిన టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ దేశంలో అనేక అసమానతలు ఉన్నాయని కార్మికుల మధ్య కూడా కుల మత,ప్రాంతీయ,సాంస్కృతిక అసమానతలు పనిచేస్తున్నా యని వాటిని వదిలేసుకుని ఏకశిలా సదృశ్యంగా మారి దోపిడీ వర్గాన్ని ఓడించి కార్మిక వర్గ రాజ్యాంగం స్థాపించేందుకు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ క్లాసులకు అధ్యక్ష వర్గంగా అధ్యక్షుడు కే వెంకన్న పి రాందాస్ వ్యవహరించగా సిపిఐ ఎంఎల్ మాస్లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య ప్రారంభ ఉపన్యాసం చేశారు. తరగతులలో అమరవీరుల సంతాప పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య కే శ్రీనివాస్ డి శ్రీను ఆవుల అశోక్ లాల్మియా పుల్లారావు శరత్ పేరబోయిన వెంకన్న పుల్లన్న ఉపేందర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.





# పద్మశాలి ఆత్మీయ సభ లో నవీన్ యాదవ్ కు మద్దతు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదె నవీన్):పద్మశాలీ ఆత్మీయ సభ ఎర్రగడ్డలో ఏర్పాటు చెయ్యగా మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు కార్యక్రమంలో పాల్గొని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి పద్మశాలి సమాజం అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది.దాసు సురేష్ కుమార్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు,వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్,టీపీసీసీ చేనేత విభాగం రాష్ట అధ్యక్షులు గూడూరి శ్రీనివాస్ టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీశ్వర్ టీపీసీసీ మహిళా నాయకురాలు వరలక్ష్మి సమక్షంలో మాట్లాడడం జరిగినది.



# విద్యార్థులకు న్యాయ సేవలపై అవగాహన.

ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్/ రిపోర్టర్ నూక రాందాసు జాతీయ న్యాయ సేవా దినోత్సనం సందర్భంగా పెద్దపల్లి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని మహాత్మా జ్యోతి రావు పులే బాలికల హాస్టల్ లో న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు పై రిటైనర్ లాయర్ ఆవుల శివకృష్ణ, పారా లీగల్ వాలంటీర్ పూర్ణ చందర్ లు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అససియేషన్ అధ్యక్షుడు మేకల తిరుపతి రెడ్డి, ప్రధాన కార్యదర్శి బోయిని భూమయ్య, పిఎల్వీ శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు



# ఘనంగా జన్మదిన వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్/ పెద్దపల్లి రిపోర్టర్/నూక రాందాసు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వ రేవంత్ రెడ్డి , పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి దాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయినటువంటి పెద్దపల్లి చింతకుంట విజయరన్నారావు శాసనసభ్యులు జన్మదిన పురస్కరించుకొని స్థానిక జండా చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు సయ్యద్ మసరత్, భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ చేసి, జెండా చౌరస్తాలో అల్పాహారం పంపిణీ టిఫిన్ చేశారు. రాబోయే రోజుల్లో పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు కు వచ్చే జన్మదినం లోపు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని ఆ భగవంతుని కోరడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కోట శ్రీనివాస్ గౌడ్,రాజేందర్ యాదవ్, భూతగడ్డ సంపత్, బొడ్డుపల్లి శ్రీనివాస్,దొడ్డుపల్లి జగదీష్ తూముల సుభాష్ ఎండి మక్సుత్, సయ్యద్ అబ్బు,సాజీద్,ఎండి రియాజ్, మొహమ్మద్ ముస్తాక్, చందపల్లి మాజీ ఎంపిటిసి వెంకటేశం,రాజు.. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



# అంతర్ జిల్లా ల వాలిబాల్

## చాంపియన్ షిప్ పోటీల సెలక్షన్స్ ప్రారంభం

ప్రారంభించిన సూర్యపేట జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజుప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 09)సూర్యాపేట:ఉమ్మడి నల్గొండ జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి ప్రకాష్ ఆదేశాల మేరకు వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించినట్లు సూర్యాపేట జిల్లా వాలిబాల్ అసోసియేషన్ అధ్యక్షులు చక్రహరి నాగరాజు అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నందు ఆదివారం నాడు నిర్వహించిన సెలక్షన్స్ ను చక్రహరి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట లో నవంబర్ 13,14,15 వ తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి సీనియర్ వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలలో ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి పాల్గొనే జట్టును ఎంపిక చేయడం కోసం సూర్యాపేటలో ఆదివారం నాడు వాలిబాల్ చాంపియన్ షిప్ పోటీలు నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మన్నెం సీతారాం రెడ్డి, మోత్కూరి సందీప్, గుడిసె శేఖర్, రాచకొండ కృష్ణ, ఉపేందర్, నరేష్, మందడి కిరణ్, నవీన్, మీసాల శ్రీనివాస్, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు దరఖాస్తుల ఆహ్వానం

ఐదు నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థులు అర్హులు.ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 09)సూర్యాపేట:నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మన సంస్కృతి పరీక్ష విభాగం ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ ఎండి మహమూద్ అలీ తెలిపారు. ఆదివారం నాడు ఆయన వివరాలను వెల్లడిస్తూ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు ఐదో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివే స్టేట్, సిబిఎస్ఈ, ఐసిఎస్ఈ విద్యార్థులు అర్హులన్నారు. ఒలంపియాడ్ కు ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జనవరి 21వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి మూడు గంటల వరకు పరీక్ష జరుగుతుందన్నారు. విజేతలకు ఫిబ్రవరి నెలలో జరిగే అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్య అతిధుల చేతుల మీదుగా ల్యాప్ టాప్, నగదు బహుమతులను అందజేయనున్నామని ఆయన తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులకు సత్కారంనేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ కు తమ పాఠశాలలతో పాటు మరో మూడు పాఠశాలల విద్యార్థులను భాగస్వామ్యం చేయించిన ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందజేయనున్నామని ఎండి మహమూద్ అలీ తెలిపారు. ఫిబ్రవరి నెలలో జరిగే అవార్డుల ప్రధానోత్సవం లో ముఖ్య అతిధుల చేతులమీదుగా ఒక్క ఉత్తమ ఇంగ్లీష్ ఉపాధ్యాయానికి 5000 నగదు జ్ఞాపిక ప్రశంసాపత్రం అందించి సత్కరించనున్నామని ఆయన తెలిపారు. వివరాలకు 9866367419, 7396049947 నెంబర్లకు సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం10నవంబర్2025

# బీసీల డిమాండ్ లో న్యాయం ఉంది



ప్రజా గొంతుక న్యూస్ బోనకల్ // ప్రతినిధి అంతోటి ప్రసాద్ - బీసీ ధూమ్ ధాం సభలో బీసీ నాయక్- ?బీసీ రిజర్వేషన్ కోసం విద్యార్దులు రోడ్డు మీద వేసే ప్రతి అడుగు %-% ఒక చారిత్రాత్మక అడుగు అవుతుంది.- ?హైకోర్టు స్టే లు మీ గమ్యాన్ని ఆపలేవు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ:బీసీ లకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని, రాజ్యాంగ సవరణ చేసి 9వ షెడ్యుల్ లో చేర్చాలని బీసీ లకు శాశ్వత న్యాయం చేయాలని లిఅల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బీసీ ధూమ్ ధాంకార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ గారుపాల్గొని ప్రసంగించి విద్యార్దులకు సందేశాన్ని ఇచ్చారు. బీపీ నాయక్ గారు మాట్లాడుతూబీసీ రిజర్వేషన్ విషయంలో మీ అందరి మనసులో ఉన్న ఆందోళనలు, ప్రశ్నలు నాకు తెలుసు.తెలంగాణలో 42% బీసీ కోటా బిల్లు హైకోర్టు స్టే కారణంగా ఆగిపోయింది, మరియు దీని మీద చర్చలు, డిమాండ్లు జరుగుతున్నాయి. ఇది మీ భవిష్యత్తును ప్రభావితం చేసే ముఖ్యమైన అంశం. బీసీ రిజర్వేషన్ కోసం మీరు రోడ్డు మీద దిగిన ప్రతి అడుగు %-% చరిత్రలో ఒక చారిత్రాత్మక అడుగుగా మిగిలిపోతుంది. హైకోర్టు స్టే ఇచ్చిందా? అది మీ గమ్యాన్ని ఆపలేదు. మీరంతా వీరులని అన్నారు.ఈ సమస్యను ఎదుర్కొనీ రిజర్వేషన్ సాధించాలని అన్నారు.విద్యార్థులారా మీరు విద్యపై దృష్టి పెట్టండి, చట్టాల మీద, ప్రజల డిమాండ్ లను అర్థం చేసుకోవాలని,%దీజ% స్టూడెంట్స్ ఫోరమ్‌లు, వర్క్‌షాప్‌లు, సోషల్ మీడియాలో చ%దీజ=వంవతీజుఃఅశీఅజీబర్అఎవ% హ్యాష్‌ట్యాగ్‌తో ప్రజలకు జాగృతం చేయడంలో ముందుకు రావాలని కోరారు. %బాజ/రు%, మైనారిటీలతో కలిసి శాంతియుతంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు, మాజీ ఐఏఎస్ ఐపీఎస్ , మాజీ మంత్రులు, విద్యార్థి సంఘ నాయకులు, గాయకులు, రచయితలు, కళాకారులకు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిలో మునుగోడు నియోజకవర్గం

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) ప్రజా పాలనలో చౌటుప్పల్ మండలానికి మునుగోడు శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాల వాల్ పోస్టర్లను చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు అతికించడం జరిగినది. నాయకులు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రజా పాలనలో సొంతం నిధులతో పాటు ప్రభుత్వ నిధులతో మునుగోడు నియోజకవర్గంలోని ప్రతి మండలం ప్రతి గ్రామ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్ మరియు ప్రధాన కార్యదర్శి తీగుల బాలరాజు,పార్టీ సీనియర్ నాయకులు దోర్నాల బిక్షపతి, బక్క రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# బైక్ ర్యాలీ లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు దాసరిమనోహర్‌రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/ రిపోర్టర్ నూక రాందాసు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం ముగింపు సందర్భంగా షేక్‌పేట్ డివిజన్ పరిధిలోని టోలిచౌకి, సూర్యనగర్, ఆదిత్యనగర్ ప్రాంతాల్లో ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్ , ప్రశాంత్ రెడ్డి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. బైక్ ర్యాలీ సందర్భంగా ప్రజలతో మమేకమై బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.తరువాత బూత్ ఇన్చార్జ్‌లతో సమావేశం నిర్వహించిన దాసరి మనోహర్ రెడ్డి పోలింగ్ రోజున బూత్‌ల వద్ద ఎలాంటి ఘటనలు జరుగకుండా చూడాలని కార్యకర్తల కు సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఓటు విలువైనదని, ప్రతి బూత్‌లో సమన్వయం అవసరమని దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# ఘనంగా కార్తీక వన సమారాధన



భక్తులతో పోటెత్తిన శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉంద్రుగొండ గిరి దుర్గం చైర్మన్ డాక్టర్.ఊర రామమూర్తి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 09)సూర్యాపేట:కార్తీక మాసంలో విశేషమైన కార్తీక వన సమారాధన కార్యక్రమం ఆత్మకూరు ఏస్ మండలం పాత సూర్యాపేట స్టేజి వద్దగల శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట నుండి కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా సకల దేవతలతో ఏర్పాటు చేసిన మండపము వద్ద భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ప్రక్కనే గల గోశాలలో గోమాత పూజల్లో భక్తులకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కోనేరులో గంగా నది దీపోత్సవము లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దీపాలు వెలిగించారు. గోధుమ పిండితో తయారుచేసిన పార్థివ శివలింగాభిషేకానికి భక్తులు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఉద్యానవన క్షేత్రంలో గల మారేడు చెట్టు కింద కాశీ నుంచి తీసుకు వచ్చి ప్రతిష్టించిన శివలింగమునకు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. వాటివద్ద ఏర్పాటు చేసిన 108 శివలింగాలకు కూడా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. కార్తీక మాసంలో విశేషమైన శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారులకు మహిళలకు మ్యూజికల్ చైర్స్ ఏర్పాటు చేయగా గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. వీటితోపాటుగా తులసి పూజలు, ఆమలక పూజలు శివలింగా కృత్తిలో దీపోత్సవం, త్రి వృక్షానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వన సమా రాదన కార్యక్రమంలో ఉంద్రుగొండ గిరి దుర్గం చైర్మన్ డాక్టర్ ఊర రామమూర్తి యాదవ్ పాల్గొని వన సమారాధనలో ఏర్పాటు చేసిన అన్ని పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మొరిశెట్టి శ్రీనివాస్, చల్లా లక్ష్మీకాంత్, శ్రీ సంతోషి మాత దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ ఉపాధ్యక్షులు పబ్బా ప్రకాష్ రావు, నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ప్రోగ్రాం కన్వీనర్ గోపారపు రాజు, సభ్యులు దేవరశెట్టి సోమయ్య, సోమా శ్రీశైలం, యామ వెంకటేశ్వర్లు, బెలిదేఅశోక్, నూకా రవిశంకర్, మహంకాళి ఉపేందర్, బ్రాహ్మ0డ్ల పల్లి శివప్రసాద్, ముదిరెడ్డి లింగారెడ్డి, బొల్లం సురేష్, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మ0డ్లపల్లి బాలచంద్రుడు, ఉప్పల రమేష్ ,బ్రాహ్మ0డ్లపల్లి సంతోష్ కుమార్, దేవి దత్తు, నూక ముత్యాలమ్మ, బ్రాహ్మ0డ్లపల్లి నాగమణి, శివ పార్వతి, భవాని రాణి,దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా,దేవాలయ మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు..

# నేటి యువత క్రీడలలో రాణించాలి

## జోనల్ స్పోర్ట్స్ మీట్ లో సత్తా చాటిన జనగామ నారాయణ స్కూల్ విద్యార్థులు



ప్రజా గొంతుక/జనగామ జిల్లా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నారాయణ పాఠశాలలో ఘనంగా వరంగల్ జోనల్ స్థాయిలో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు కాజీపేట బ్రాంచి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జోనల్ డి.జి.ఎం. రిజ్వానాఇమ్రాన్, హన్మకొండ ఎం.ఇ.ఓ.నెహ్రూ నాయక్ మరియు ఏ సి పి ప్రశాంత్ రెడ్డి కజిపేట్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు కేవలం శారీరక బలాన్ని మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, మరియు సమయస్ఫూర్తి ని కూడా నేర్పుతాయని క్రీడలు మనల్ని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా, ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయని,క్రీడలలో గెలుపోటములు సహజం, కానీ గెలిచినపుడు సంతోషించడం,నిరాశ చెందకుండా మళ్ళీ ప్రయత్నించడం, ఆటలో నిజమైన స్ఫూర్తిని ప్రదర్శించడం ముఖ్యమని అన్నారు.నేటి యువత క్రీడలలో రాణించడం చాలా అవసరమని క్రీడలలో పాల్గొనడం ద్వారా భారతదేశం క్రీడా రంగంలో ఎదగడానికి సహాయపడుతుందని నేటి క్రీడా పోటీలలో పాల్గొనే ప్రతి ఒక్కరికి నా అభినందనలు. గెలిచినా, ఓడినా అందరూ క్రీడా స్ఫూర్తితో ప్రదర్శించాలని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతుల ప్రధానం చేశారు. జనగామ నారాయణ స్కూల్ విద్యార్థులు జూనియర్ గర్ల్స్, బాయ్స్ స్థాయిలో కొక్కో కబడ్డీ, లో మొదటి బహుమతి సాధించారు.. సీనియర్ గర్ల్స్ లో త్రోబల్ , కబడ్డీ లో రెండో స్థానం, కొక్కో లో మొదటి స్థానంలో అదే విదంగా చెస్ మరియు క్యారమ్స్ లో మొదటి స్థానం, .జూనియర్ రన్నింగ్లో మొదటి స్థానం సాధించారు ..వీరికి ముఖ్య అదితి పి ప్రశాంత్ రెడ్డి ఎసిపి కాజిపేట్ ట్రోఫీ ని బహుకరించి అభినందించారు మరియు డీసీఎం రిజ్వానాఇమ్రాన్ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హానా గారు అభినందించారు ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాలల ప్రిన్సిపాల్ ఫర్హాన, , జోనల్ కో ఆర్డినేటర్ లు ఆకుల సాయికృష్ణ, శ్యామల, శిరీష, అకడమిక్ డీన్ లు విక్రమ్, సాఫ్ట్ స్కిల్ ఉపాధ్యాయులు వీణాకుమారి, ఏవో ఎండి అన్వర్, పి.ఇ.టి. మహేష్, ఉపాధ్యాయులు అఖిల్, శేఖర్,అశోక్ రజిని అనిత, నిఖిత, మరియు నాలుగు బ్రాంచ్ ల విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.